05ATP27_05ATP27.qxd 12-03-2024 PM 10:23 Page 1



## అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో 3వ స్థానంలో నిలిచిన విద్యార్థి ఎ.కిషోర్‌కు చేయూత

### -నగదు అందించి ప్రోత్సహించి విద్యార్థి చదువుకు సప్తగిరి మల్లికార్జున హామీ

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థి ఎ.కిషోర్‌ను అభినందిస్తున్న సప్తగిరి మల్లికార్జున

అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో 3వ స్థానంలో నిలిచిన పట్టణానికి చెందిన డ్రైవర్ సురేష్ తనయుడు, మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఎ.కిషోర్‌కు సెపక్‌తక్రా అసోసియేషన్ జిల్లా ఛైర్మెన్, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున చేయూతనందించారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఆయన మంగళవారం నగదు ప్రోత్సాహకం అందించడంతోపాటు భవిష్యత్తులో విద్యార్థి చదువుకు, వివిధ పోటీల్లో పాల్గొనేందుకుగాను సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. విద్యార్థి కిషోర్ తండ్రి సురేష్ డ్రైవర్‌గా పనిచేస్తూనే తన కొడుకును ఆదర్శవంతంగా పెంచుతూ అతనిలో ప్రతిభను ప్రోత్సహిస్తున్నాడని సప్తగిరి మల్లికార్జున కొనియాడారు.

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపిన ఆపద్బాంధవ ట్రస్టు

### -ట్రస్టు కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై నేతలను సత్కరించిన ప్రతినిధులు

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను సత్కరిస్తున్న ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డిను ఆపద్బాంధవ ట్రస్టు ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పట్టణంలో ట్రస్టు కార్యాలయ భవనం నిర్మాణానికి పంచాయతీకు చెందిన 3 సెంట్ల స్థలాన్ని కేటాయించినందుకుగాను మంగళవారం వారు జిల్లా కేంద్రం అనంతపురానికి వెళ్లి వారి నివాసంలో ఇరువురిని శాలువాకప్పి పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రజలకు అవగాహన కల్పించడానికిగాను ట్రస్టును ప్రారంభించి అంచెలంచెలుగా సేవలను విస్తరిస్తూ సమాజ హితానికి పాటుపడుతున్న ట్రస్టు సేవలను ఇరువురు నేతలు కొనియాడారు. భవిష్యత్తులో ట్రస్టు కార్యకలాపాల విస్తరణకు తమవంతు తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్టు వ్యవస్థాపకులు వేల్పుల మురళి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరరెడ్డిను గెలిపించండి.. మీ సంక్షేమం మా బాధ్యత..!

### -ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డికు ఓట్లు వేసి గెలిపించాలని మీ సంక్షేమం, అభివృద్ధికి తాము బాధ్యత తీసుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని షిరిడిసాయి నగర్‌లోని సంఘం కార్యాలయంవద్ద నిర్వహించిన భవననిర్మాణకార్మికుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేదలకు 32 లక్షల పక్కా గృహాలు నిర్మించే మహోన్నతమైన యజ్ఞంలో భవననిర్మాణ కార్మికులు క్రియాశీలక భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఉంటే మన నాయకుడు వై.విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవం

మడకశిర టౌన్, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. మడకశిర పట్టణంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొని వైఎస్ఆర్‌సిపి చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. వైఎస్ జగన్ స్థాపించిన వైసీపీ పార్టీ ప్రజల అండదండలతో అధికారంలోకి రావడం కార్యకర్తలు ప్రజలే కారణమని పలువురు పేర్కొన్నారు. వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల కోసం 14 సంవత్సరాల క్రితం పురుడు పోసుకున్న వైఎస్ఆర్‌సిపి ప్రజల ఆదరణలతో తిరుగులేని మెజార్టీ సాధించి అధికారం చేపట్టిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజన్న రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందించిన జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజానీకం అండదండలు ఆశీర్వాదాలు ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ నర్సెగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు రవిశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ నళిని రంగే గౌడ్, జడ్పిటిసి నరసింహమూర్తి, రాష్ట్ర నాట్యమండలి డైరెక్టర్ శాలినీరెడ్డి, ఎంపిటిసి హనుమంతరాయప్ప, పట్టణ అధ్యక్షుడు పుట్ట కామప్ప, వైసీపీ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాసులు, రామకృష్ణ, బాలకృష్ణారెడ్డి, శ్రీరాములు, నాగభూషణ్‌రెడ్డి, చందకర్ల, హనుమంతరెడ్డి, హనుమంతు, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

ధర్మవరం రూరల్, మార్చి 12 ప్రభాతవార్త

ఈ నెల 25వ తేదిన పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ ధర్శనార్థం ధర్మవరం ఆర్టిసి డిపో నుంచి ఈ నెల 24వ తేది ఉదయం 6 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆర్టిసి ఆదాయానికి భక్తాదులు సహకరించినప్పుడే అభివృద్ధి బాటలో ఆర్టిసి నడుస్తుందని తెలిపారు. ఈ అరుణాచలం గిరి ప్రదర్శన కాణజపాకం గోల్డెన్‌టెంపుల్‌కు రాను పోను చార్జీలు రూ.1,400 ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ముందస్తుగా భక్తాదులు ఆన్‌లైన్‌లో బస్టాండ్ రిజర్వేషన్‌గానీ కౌంటర్‌లోగానీ షీట్లను రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. భగవతుని సేవలో భక్తులు ఉంటే, భక్తుల సేవలో ఏపిఎస్ఆర్‌టిసి ఎప్పుడు కూడా ఉంటుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7382860947 గాని 63002220650కుగాని సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

అగళి, మార్చి 12 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లో సైతం వైకాపా విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ శ్రీ నివాస్, సచివాలయాల కన్వీనర్లు మహేంద్ర, శివకుమార్, సర్పంచులు నటరాజు, వెంకటస్వామి, కృష్ణప్ప, హనుమంతరాయప్ప, ఎంపిటిసిలు గాయత్రి హేమంత్, సురేష్, సతీష్, మాజీ సర్పంచు దేవన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సూర్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డన అమ్మ ఉత్సవం

అగళి, మార్చి 12 ప్రభాతవార్త



దేవిని అలంకరించిన దృశ్యం

మండల పరిధిలోని నర్సాంబూది పొలిమేరలో ఉద్భవించిన పురాత వడ్డన అమ్మ ఉత్సవాన్ని నర్సాంబూది గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. దేవిని వివిధ రకాల పూలతో, మామిడి అరటి తోరణాలతో అలంకరించారు. మహిళలు ప్రత్యేకంగా హారతులను పట్టి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ అనంతరం గన్నేరు పూవుతో అలంకరించిన వాటిని దేవాలయంపై వేశారు. విశేష సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ మండలి వారు భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ దేవి ప్రత్యేకత అడవిలో స్వయంభుగా వెలిసినది. అందుకే ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. దేవి ఉత్సవంలో పాల్గొంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## టిడిపిలోకి 30 వైసీపీ కుటుంబాలు

### కండువాలు వేసి ఆహ్వానించిన పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

పెనుకొండ, మార్చి 12 ప్రభాతవార్త



పార్టీలో చేరిన వారితో సవిత, తెలుగుదేశం నాయకులు

పెనుకొండ నియోజకవర్గ సోమందేపల్లికి చెందిన 30 కుటుంబాలు మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, ఓల్డ్‌టౌన్, శివానగర్‌లకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కండువాలు వేసి పార్టీలోకి సవిత ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఎమ్ సెట్ ఫ్రీ కోచింగ్..

ధర్మవరం రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ముసలిరెడ్డి

మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి సతీమణి పల్లె ఉమా జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు పివికెకె బాలాజీ విద్యా సంస్థల ఆధ్వర్యంలోఉచిత శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. కావున ఆసక్తి గల ఇంటర్ ఎంపిసి సెకండ్ ఇయర్ విద్యార్థిని, విద్యార్థులు తమ తమ పేర్లు 8886630029/31 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని బాలాజీ విద్యా సంస్థచైర్మెన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మంగళవారం తెలియజేశారు. ఈ అవకాశం పేద విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని ధర్మవరం శ్రీనివాసడిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.ముసలిరెడ్డి కోరారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘం నేతలు

పట్టణంలోని శాంతినగర్‌లో గల విశ్వదీప సేవా సంఘంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సంఘం వ్యవస్థాపకులు కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమం కీర్తి శేషులు కోళ్ల మొరం సంజీవరెడ్డి, కీర్తి శేషులు నారాయణమ్మల జ్ఞాపకార్థకంగా 12 సంవత్సరాల నుంచి ఈ శిక్షణ ఇ స్తున్నందునకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఉపాధి కడా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణలో డిసిఏ, అడ్వాన్స్‌డ్ ఎమ్మెస్ ఆఫీస్, సి లాంగ్వేజ్, టాలీ ఫోటో షాప్, తెలుగు హిందీ టైపింగ్ కోర్సులు కూడా నేర్పించబడునని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 17వ తేది నుంచి జరుగుతాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులు సేవా సంఘం కార్యాలయంలో పేరు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు 465 మంది గైర్హాజర్ - డిఐఈఓ సురేష్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం) మార్చి12 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన ఫిజిక్స్, ఎకనామిక్స్, ఒకేషనల్‌లకు 41 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 12557 మంది హాజరు కావాల్సి ఉండగా 12102 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మొదటి సంవత్సరం జనరల్ ఫిజిక్స్, ఎకనామిక్స్‌కు 11,033 మందిహాజరు కావాల్సి ఉండగా, 10,668 మంది హాజరయ్యారని, 365 మందిగైర్హాజైనట్లు, ఒకేషనల్ గ్రూపుకు 1534 మంది హాజరు కావాల్సి ఉండా, 1434 హాజరయ్యారని 100 మంది గైర్హాజరైనట్లు తెలియజేశారు. ఎక్కడా మాల్ ప్రాక్టిసింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## నేడు ప్రధానమంత్రి సురాజ్ కార్యక్రమం.

పుట్టపర్తి రూరల్ మార్చి12 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పియం సూరజ్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సామాజికన్యాయం మరియు సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల లబ్దిదారులకు 10 పిపిఈ కిట్లు, ఆయుష్మన్ కార్డులు అందించడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ పియం సూరజ్ కార్యక్రమాలు షడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, సఫాయ్ కర్మచారీలు, సెవర్, సెప్టిక్ ట్యాంక్ కార్మికులు, వ్యవస్థీకృత మూలధనము, లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమన మధ్యాహ్నం 2 : 30 నుండి 5: 00 గంటల వరకు జరుగుతుంది.

## నిరాశ్రయులకు ఉచిత వైద్యశిబిరం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), మార్చి 12, ప్రభాతవార్త



ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా పుట్టపర్తి పురపాలక సంఘం పరిధిలోని నిరాశ్రయుల వసతికేంద్రం క్రాంతి సొసైటీ బ్రాహ్మణి సొసైటీల ఆధ్వర్యంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మావారిసహకారంతో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తొలుత మెప్మా మిషన్ డైరెక్టర్ వారి సౌజన్యంతోవాటర్ డిస్పెన్సరీసౌకర్యం మెప్మా జిల్లా అధ్యక్షురాలు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిసాయిలీల చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే వృద్ధులకు మెడికల్‌క్యాంప్‌నిర్వహించి వారికి ప్రథమచికిత్స చేసి మందులను అందజేశారు. అనంతరం సాయిలీల మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సహకారంతో నిరాశ్రయులకు, అనాథలపై ప్రేమతో ఈ వేసవి కాలంలోవారికి చల్లనినీటిని అందించాలన్న దృక్పథంతో ఈ కూల్ వాటర్ యంత్రాలను అందించడంజరిగిందన్నారు. బడుగు బలహీనులు, నిరాశ్రయుల కొరకు వైఎస్ఆర్‌ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందని, అందుచేత మరొకసారి వైఎస్ఆర్ కాం గ్రెస్‌పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరంఉందన్నారు. ఈకార్యక్రమంలో క్రాంతిసొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, అనసూయమ్మ, మెప్మాడిపిఎం స్టాఫ్ శ్రీనివాస రెడ్డి, సిఎంఎం రమాదేవి, సిఓ ఆదినారాయణ, ధరణి, తదితరులు పాల్గొన్నారు.

## గౌడనహళ్ళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్యంపై అవగాహన

మడకశిర మార్చి 12 ప్రభాతవార్త;



మాట్లాడుతున్న డాక్టర్ మంజువాణి

మండల పరిధిలోని గౌడనహళ్ళి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అయోడిన్ లోపం కార్యక్రమంపై డాక్టర్ మాధుర్య ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మంజువాణి మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల కలిగే లక్షణాలపై కొంత అవగాహన ఉంటే దాన్ని అదుపులో ఉంచుకోవచ్చునని అన్నారు. అయోడిన్ లోపం లక్షణాలు చికిత్స నివారణ దానిపై అవగాహన కల్పించారు. అయోడిన్ లోపానికి కారణాలు పాటించాల్సిన చిట్కాలు తెలియజేశారు. చిన్నపిల్లల మూత్రంలో అయోడిన్ ఎంత శాతం ఉందో నమూనాలు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజలు అయోడైజ్ సాల్ట్‌ను వాడమని గాయిటర్ వ్యాధి రాకుండా కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్‌కుమార్, సూపర్ వైజర్ రాంప్రసాద్, సరస్వతి, శేషాచలం, చన్నకేశవరెడ్డి, ఏఎన్ఎం శశికళ, పద్మ, విశాలత, సిహెచ్ఓ హుస్సేన్, సౌజన్య, ధరణి, శ్రావణి, సుజాత, రాధమ్మ, మంగమ్మ, స్రవంతి, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే పోటి చేస్తా మిద్ది శివారెడ్డి

పుట్టపర్తి టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మిద్ది శివారెడ్డి

కాంగ్రెసస్ పార్టీ అదిష్టానం ఆదేశిస్తే పుట్టపర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోటి చేస్తానని మిద్ది శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30ఏళ్లుగా కాంగ్రెస్‌పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఓడిసి మండలం కొండకమర్లలో బాల్యమంతా గడిపి గోరంట్లలో వేరుశనగ మిల్లు నడుపుతున్నానన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలల్లో తనకు మంచి సంబంధాలున్నాయన్నారు. సుదీర్ఘ కాలంగా పార్టీ కష్టకాలంలో సైతం తాను పార్టీనే నమ్ముకొని పనిచేస్తున్నామన్నారు. ఇటీవలనే పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు బయోడేటా సమర్పించామన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి తన వంతు కృషి చేశామన్నారు. తమ సేవలను పార్టీ గుర్తించి టికెట్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతినిలయంలో ప్రత్యేక భద్రతాచర్యలు చేపట్టిన పోలీసులు

పుట్టపర్తి రూరల్ మార్చి 12 ప్రభాతవార్త



భద్రతాచర్యలు పరిశీలిస్తున్న పోలీసులు

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ప్రశాంతినిలయంలో పటిష్టమైన భద్రతా చర్యలు పోలీసులు చేపట్టారు. మంగళవారం సాయంత్రం పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం ప్రశాంతినిలయంలోని సూపర్‌బజార్, క్యాంటీన్, మందిరంలోని పలు ప్రాంతాలను పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. సత్యసాయి ప్రశాంతి నిలయంలోకి దేశ, విదేశాల నుండి ఎంతోమంది భక్తులు వస్తుంటారని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ కొండారెడ్డి తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన చెన్నకేశవ, బంగారులింగమయ్య స్వాముల ఉత్సవాలు

పుట్టపర్తి రూరల్ మార్చి12 ప్రభాతవార్త



స్వామివారి కవచాలను తీసుకొస్తున్న చంద్రశేఖర్ కుటుంబీకులు

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి చింతతోపులో వెలసిన చెన్నకేశవ, పోతులయ్య, బంగారు లింగమయ్య స్వాముల ఉత్సవాలు గ్రామపెద్దల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో పూర్వం నుండి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పెద్దకమ్మవారిపల్లికి చెందిన దాలపునేని చంద్రశేఖర్ ఇంటి నుండి ఉరుము, డప్పు వాయిద్యాలతో చెన్నకేశవస్వామి వారి వెండికవచాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిసంవత్సరం స్వామివారి ఉత్సవాలు మూడురోజులు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుట్టపర్తి పురవీధులలో ఎలువగంప ఊరేగింపు మహోత్సవం జరిగిందన్నారు. బుధవారం దాసంగాల మడుగు ఉత్సవం అనంతరం పౌరినిక నాటక ప్రదర్శన ఉందని తెలిపారు. గురువారం స్వాముల వారికి జ్యోతులు, బోనాలు సమర్పించి సాయంత్రానికి ఈ పరుషమహోత్సవాలు ముగుస్తాయని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## సాధారణ ఎన్నికలపై రాజకీయ పక్షాలకు అవగాహన

పుట్టపర్తి రూరల్ మార్చి12 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ భాగ్యరేఖ

సాధారణ ఎన్ని కలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీ యపక్ష నాయకులు, నియోజకవర్గంలోని తహసీల్దార్ లతో మంగళవారం ఆర్డిఓ కార్యలయంలో అవ గాహన కార్యక్ర మాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా రెవిన్యు డివిజనల్ అధికారి భాగ్యరేఖ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, పుట్టపర్తి నియోజకవర్గంలోని అందరూ తహసీల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్ రాబోవు సాధారణ ఎన్నికలు 2024కు సంబందించి వర్క్‌షాప్, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఈవియం ద్వారా ఓటు వేయువిధానము, అభ్యర్థుల నామినేషన్లు, సువిధ యాప్, మోడల్‌కోడ్ ఆఫ్‌కాండక్టు అమలు, నామినేషన్ రుసుము, నామినేషన్‌ల ఉపసంహరణ, పరిశీలన పోస్టల్ బ్యాలెట్, వాహనముల అనుమతి, రాజకీయ పక్షాలుగాని అభ్యర్థులు, టెలివిజన్ చానెళ్ళ ప్రకటలకు ఎన్‌సిసి ద్వారా అనుమతి తీసుకోవలెను. రూట్‌సెక్టార్‌లు పోలింగ్ ప్రకియ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి తహసిల్దార్ ఏ.వేణుగోపాల్, నాగభూషనం నల్లమాడ తహసిల్దార్ ధర్నరాజు, టిపిఓ స్వాతి, డిటి కొత్తచెరువు భారతి, బుక్కపట్నం రామనాధరెడ్డి. అమడగూరు తహసిల్దార్ ఖాజావి, అన్నిరాజకీయ పక్షనాయకులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కుందుర్పి, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి 14వ ఆవిర్భావ దినోత్సవంను స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 14 సంవత్సరాల వైకాపా పార్టీ ప్రజల కోసం నిరంతరంగా కృషి చేస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్దికోసం నిరంతరంగా పాటుపడుతున్నారన్నారు. మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, ఎంపిపి కమలా నాగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, గ్రామ సర్పంచు మారుతీశ్వర రామమూర్తి పేర్కొన్నారు. కుందుర్పి సీనియర్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి, వైసీపి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి భీమిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కెపి గోపాల్ ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, సచివాలయం మండల కన్వీనర్ ఇ.రాము, ఎంపిటిసి ఈరన్న, సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్‌లు లక్ష్మణమూర్తి, నాగేంద్ర, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, అప్పిలేపల్లి గ్రామ సర్పంచు అతావుల్లా, మాజీ ఎంపిపి మంజునాథ్, వార్డ్ మెంబర్లు చీరాల మంజునాథ్, కురుబ ఈరలింగ, వైబి దుర్గమ్మ, వై.నారాయణస్వామి, స్టోర్ డీలర్లు స్టూడియో కిష్ట, తిప్పయ్య, గంగప్ప, కొల్లారప్ప గారి పాలాక్షి రాజు, బోయరమేష్, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా మంత్రిగారి వీరాంజినేయులు

### - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త



మంత్రిగారి వీరాంజినేయులు

మండల కేంద్రానికి చెందిన వైసీపీ యూత్‌నాయకుడు మంత్రిగారి వీరాంజినేయులును వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి తెలిపారు. అనంతరం మంత్రిగారి వీరాంజినేయులు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించినండుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి, వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా గెలుపే ధ్యేయంగా పని చేస్తానని ఆయన తెలిపారు.

## పౌర సత్వ సవరణ చట్టంను నిరసిస్తూ సిపిఎం నిరసనస

### - కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆందోళన

అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం పార్టీనేతలు



ప్రజల ఐక్యతను దెబ్బతీసే చట్టాన్ని వ్యతిరేకించండి డిమాండ్ చేస్తూ అనంతపురంలో సిపిఎం నిరసన కార్యక్రమం చేపట్టింది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ 1వ నగర కమిటీ ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. విపక్షా పూరిత చట్టం అమలుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇది ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. ఫాసిస్టు హిందుత్వాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి రానున్న ఎన్నికల్లో లబ్ది పొందాలనే దురుద్దేశ్యంతోనే ఈ బిల్లును హడావుడిగా చేపట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణ, నగర కమిటీ నాయకులు బాలకృష్ణ, రాజు, గఫూరు, వెంకటేష్, లక్ష్మినారాయణ, బాబా, ఎర్రిస్వామి, శంషాద్, రవి, ఆనంద్, రామాంజినేయులు, లక్ష్మిదేవి, ఫక్రుని రవి, మాబ్బీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షల విలువైన రంజాన్ తోఫా పంపిణీ

గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త



పేద మహిళలకు తోఫా అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని అనంతపురం రోడ్డులో వున్న సఫా బైతుల్‌మాల్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకని పేద కుటుంబాలకు వివిధ నిత్యావసరసరుకులతో కూడిన కిట్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మౌలానాఅబ్దుల్‌హక్ పర్యవేక్షణలో 3 వేల రూపాయల విలువైన గోధుమపిండి, శనగపిండి, కందిపప్పు, నూనె, తదితర నిత్యావసరవస్తువుల కిట్లను 150 కుటుంబాలకు 5 లక్షల రూపాయల విలువైన వాటిని అబ్దుల్‌హక్‌తో పాటు వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫయాజ్, తదితరులు పంపిణీ చేశారు. దాతల సహకారంతో ప్రతి ఏటా రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజి షెక్షావలి, కాశీంసాబ్, రహీంసాహెబ్, సాయిచంద్రిక, యాసిన్‌అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పట్టణంలో మంగళవారం వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఆశీర్వదించాలని కోరారు. గుత్తిఆర్‌ఎస్‌లో కూడా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మల్లయ్యయాదవ్, రంగస్వామి, కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, వెంకటసుబ్బయ్య, ఫారుక్, నాయకులు రమేష్‌రెడ్డి, జీపు రమణ, భీమలింగ, డిష్ అన్వర్, బాష, నూర్‌నాయక్, బాబు, హరినాథ్‌రెడ్డి, వెల్డింగ్ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## దూదేకుల దూషణపై చట్టపరమైన చర్యలు

**- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర సంఘం అధ్యక్షురాలు వన్నూర్‌బీ**

గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా దూదేకుల (నూర్ బాష)ను కుల వివక్షతో దూషించిన పక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జగన్ ప్రభుత్వం జిఒ జారీ చేయడం పట్ల నూర్‌బాష సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమెతో పాటు వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా తదితరులు మాట్లాడుతూ దూదేకుల కులస్తులను అసభ్యకరపదజాలంతో దూషణలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమైందన్నారు. ఎట్టకేలకు దూదేకుల వారిని 23 విధాలుగా దూషించిన పక్షంలో వారిపై కఠిన చర్యలు తప్పవంటూ జగన్ ప్రభుత్వం ఐపిసి సెక్షన్ 1860 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకునే రీతిన ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమన్నారు. ముస్లిం మైనార్టీలో తాము భాగమైనప్పటికి తమపట్ల వివక్షతప్రదర్శించడం తగదన్నారు. నూర్‌బాషాలుగా మైనార్టీలకు వర్తించే పథకాలను అమలు చేయాలన్నారు. జిఒ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకుడు దూదేకుల మహమ్మద్‌షఫి, న్యాయవాది నూర్‌మహమ్మద్, మహబూబ్‌బాష, మున్వర్, షరీఫ్, పెద్దకుల్లాయి, టైలర్ షెక్షా, బాష, పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

గుత్తి, మార్చి 12 ప్రభాతవార్త



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన 10వ తరగతి మోడల్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. స్థానిక కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందచేసిన అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌ను దూరంగా వుండాలని సంరక్షకుల ఆకాంక్ష మేరకు పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు డాక్టర్ రుకియాబేగం, హెచ్ఎం సుబహాన్, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు సునీల్, చైతన్య, పలు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

అమరాపురం,మార్చి 12,ప్రభాతవార్త:



వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ అవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అమరాపురం మండలం వైకాపా పార్టీ కన్వీనర్ త్రిలోక్‌నాథ్ ఆధ్వర్యంలో అవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న, జప్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, జేసిఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి నాగభూషణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావం చెందిన తరువాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్య ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించి అన్ని వర్గాలకు సమన్యాం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఉపాధ్యక్షులు ప్రసాద్, ఎంపిటిసిలు నారాయణప్ప, హనెమంతరాయ, జయరాం, సర్పంయ్‌లు సదానందగౌడ, జితేంద్ర, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు శివకుమార్, సీనియర్ నాయకులు కెంకెర ప్రకాష్ గౌడ్, నాగన్న, గంగన్న, సురేష్, ఈరన్న, నటరాజు, జెకె నరసింహమూర్తి, సచివలయ కన్వీనర్ రంగనాథ్, జేసిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సిద్ధేశ్వరుని చిన్న రథోత్సవం

అమరాపురం,మార్చి 12,ప్రభాతవార్త:



చిన్న రథోత్సవ దృశ్యం

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్న రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సిదేధశ్వర ఉత్సవ మూర్తిని దేవాలయం నుండి మేళ తాలలతో స్వామి వారి చిన్న రథోత్సవం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రతాంగ హోమాన్ని నిర్వహించి స్వామి వారి ఉత్సవ మూర్తిని చిన్న రథోత్సవంలో ప్రతిష్టింపచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్. ఈఓ నరసింహమూర్తి, చిన్న రథోత్సవ నిర్మాణ దాతలు కర్ణాటక రాష్ట్రం, సిరా తాలుకా, హులికుంట గ్రామానికి చెందిన రామగౌడ్ తదితరుల సమక్షంలో రథాన్ని భక్తులు శివనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు చిన్న రథోత్సవానికి అరటి పండ్లు, బెల్లం, బొరుగులు విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రథాన్ని పాదగట్ట దాకా లాగారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మడకశిర సిఐ రాజ్‌కుమార్, అమరాపురం ఎస్ఐ జనార్ధన్ నాయుడు, ఏ ఎస్ఐ రామాంజనేయులు మరియు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

## 14న వైకాపా సమన్వయకర్త పర్యటన

అమరాపురం,మార్చి 12,ప్రభాతవార్త:



వాగేష్

మండల పరిధిలోని వలస, వి.అగ్రహారం, తమ్మడేపల్లి గ్రామ పంచాయతీలలో ఈ నెల 14వ తేదిన మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప మరియు పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మలు పర్యటిస్తున్నట్లు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసిపి పార్టి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో వైసిపి పార్టీ జెండాను వచ్చే ఎన్నికల్లో ఎగరవేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎంపిడిఓ మునిస్వామి**

అమరాపురం,మార్చి 12,ప్రభాతవార్త:



మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండల పరిధిలోని బసవనపల్లి గ్రామ పంచాయతీ సచివాలయ పరిధిలో బసవన పల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ మునిస్వామి, హేమావతి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ జయకుమార్, గ్రామ కార్యదర్శి గోపి స్థానిక సర్పంచ్ నరసింహప్ప, ఎంపిటిసి నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మునిస్వామి మాట్లాడుతూ ప్రజలకు గ్రామాల్లోనే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో డాక్టర్లబృందం పర్యటించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు దీర్ఘకాలికవ్యాధులతో బాధపడుతున్నవారు జగన్న ఆరోగ్య సురక్ష పథం ద్వారా ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు కూడా అందించే కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని ఆయన పేర్కొన్నారు. డాక్టర్లు భార్గవ్, విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రజలకు గ్రామ స్థాయిలోనే వైద్య సేవలు తమ సిబ్బంది ద్వారా అందిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా విచ్చేసిన రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు ఆరోగ్యశాఖ ఉమాపతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అవగాహనతో నీటికాసుల వ్యాధి నివారణ సాధ్యం

**- కోల్పోయిన కంటి చూపు తిరిగి రాదు**

**- విశ్రాంత జిల్లా అంధత్వనివారణ అధికారి డాక్టర్ నరసింహులు**

ధర్మవరం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త



కంటిపై వత్తిడిని టోనో మీటర్ ద్వారా పరీక్షిస్తున్న డాక్టర్

అవగాహనతో నీటికాసుల వ్యాధి నివారణ సాధ్యమని విశ్రాంత జిల్లా అంధత్వనివారణ అధికారి డాక్టర్ నరసింహులు అన్నారు. ప్రపంచ నీటి కాసుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కంటి జబ్బులపై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా కంటిలో ఏర్పడే నీటికాసుల వ్యాధిపట్ల అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారంటే ఆ వ్యాధి తీవ్రత స్పష్టం అవుతుందన్నారు. నీటికాసుల వ్యాధి అనే పేరు అంతగా ప్రాచుర్యంలో లేనిదని తెలిపారు. నొప్పిలేని వ్యాధులు చాల ప్రమాదకరమని, పలు క్యాన్సర్లు నొప్పిలేకపోవడంతోనే డాక్టర్లను సంప్రదించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. ఇలాంటి వ్యాధుల పట్ల ప్రజలు నిర్లక్ష్యం వహించడం వల్ల వ్యాధి ముదిరి పాకాన పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కోవకి చెందిన నీటికాసుల వ్యాధిని గుర్తించలేక చికిత్స కోసం కంటివైద్యులను సంప్రదించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన తెలిపారు. దీంతో క్రమంగా చూపు మందగించి పూర్తిగా కంటిచూపును కోల్పోవడం జరుగుతుందన్నారు. కంటి చూపు క్రమంగా తగ్గుతున్న విషయం రోగులు గుర్తించినప్పటికి ఇది శుక్లాల వల్ల తగ్గుతోందన్న భ్రమలో ఉంటారని ఆయన తెలిపారు. దీంతో చికిత్సలో జాప్యం జరగడంతో కంటిచూపును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కంటిపై వత్తిడి పెరగడాన్ని నీటికాసుల వ్యాధి అంటారని, కంటిపై వత్తిడి పెరగడంతో నాడులపై ఏర్పడే ఆ ప్రభావంతో క్రమంగా అంధ్యత్వం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. ఈ వత్తిడి 10 మిల్లీ మీటర్ల నుండి 20 మిల్లీ మీటర్ల వరకూ ఉండవచ్చని అంతకుమించి పెరిగితే కంటినాడిపై వత్తిడి అధికమవుతుందన్నారు. కోల్పోయిన కంటి చూపు తిరిగిరాదని, ఉన్న చూపును కాపాడుకోవాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. కంటి చూపును పోగొట్టే జబ్బుల్లో కంటి శుక్లాల తరువాత స్థానం నీటికాసుల వ్యాధికి ఆక్రమిస్తుందని తెలిపారు. నీటి కాసుల వ్యాధి నివారణకు తగిన మందులు, ఆపరేషన్లతో పాటు లేజర్ చికిత్స ద్వారా కూడా చికిత్స అమల్లో ఉందన్నారు. 40 సంవత్సరాల వయసు తరువాత కానీ, వంశపారంపర్యంగా కానీ ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందన్నారు. గర్భస్థ శిశువులో కూడా నీటికాసుల వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. కన్నులు చాలా చిన్నారి పిల్లలకు కనుగుడ్లు పెద్దవిగా ఉంటాయని ఆయన తెలిపారు. జాగ్రత్తలతో కంటి వైద్యున్ని సంప్రదిస్తే కంటి పరీక్షలు నిర్వహించి కంటిచూపు మందగిస్తున్న కారణాలను గుర్తించి తగిన చికిత్స చేస్తారని ఆయన సూచించారు. అనంతరం కంటివత్తిడిని ప్రయోగాత్మకంగా కంటి పరీక్షలు చేసి చూపారు.

## ఎన్నికల నిర్వహణలో రూట్, సెక్టార్ ఆఫీసర్ల పాత్ర ముఖ్యమైంది

**- ఈవీఎంలపై శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్లు

ఎన్నికల నిర్వహణలో రూట్, సెక్టార్ ఆఫీసర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మాస్టర్ ట్రైనర్లు సూచించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ నేతృత్వంలో మంగళవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉరవకొండ, బెలుగుప్ప డిప్యూటీ తహశీల్దార్లు హరిప్రసాద్, పీరాల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రూట్, సెక్టార్ ఆఫీసర్లకు ఈవీఎంల పనితీరుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ మస్తాన్‌తో కూడిన బృందం ఈవీఎంలను ప్రదర్శిస్తూ వాటి పనితీరు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వివరించారు.

## ఆమిద్యాలలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**-పంటనష్టం రూ.1.09 కోట్లు విడుదల చేయడంపై రైతుల సంబరాలు**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో రైతులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని 250 మందికిపైగా రైతులకు 1.09 కోట్ల రూపాయల పంటనష్ట పరిహారాన్ని విడుదల చేయడంపై రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం పంటనష్ట పరిహారాన్ని అందించి ఆదుకొంటోందని గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామంలోనే విత్తనాలు, ఎరువులు అందించి వ్యవసాయంలో మెలుకువలను తెలియజేస్తూ పండించిన పంటలను మద్దతు ధరతో కొనగోలు చేస్తోందని ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ కార్పొరేషన్ డైరెక్టర్ బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ వెంకటేశులు, ఎంపీటీసీ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విశ్వేశ్వరరెడ్డికు వ్యతిరేకంగా పనిచేస్తాం..!

**-ఆత్మీయ సమావేశంలో మాజీ సీపీఎం నాయకులు**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ సీపీఎం నాయకులు

త్వరలో జరిగే ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు వ్యతిరేకంగా పనిచేస్తామని మాజీ సీపీఎం నాయకులు అన్నారు. పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో మంగళవారం ఉరవకొండ నియోజకవర్గ మాజీ సీపీఎం నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీపీఎం నాయకులు పందికుంట రామాంజినేయులు, కమలపాడు కూర్మన్న, గందోడి నారాయణస్వామి, ఆమిద్యాల బొక్కసం రాజశేఖర్, డి.సాధిక్‌బాషా, యం.ప్రభావతమ్మ, పెద్దన్న, తిమ్మయ్య, పాల్తూరు సన్నీ, ఖాజా, చక్రధర్, మదర్‌సా, బోయ మారెన్న, మంగలి లక్ష్మినారాయణ తదితరులు మాట్లాడారు. తాము తొలుత నుంచి విశ్వేశ్వరరెడ్డి ఎక్కడుంటే అక్కడ ఆయన కోసం పనిచేశామన్నారు. పొత్తులో భాగంగా 2004లో ఉరవకొండ అసెంబ్లీ సీటును నాటి కాంగ్రెస్ పార్టీ సీపీఎంకు కేటాయించి విశ్వేశ్వరరెడ్డికు కేటాయించగా ఆయన విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేయడం జరిగిందన్నారు. ఆ తరువాత ఆయన కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్‌లోకి వెళ్లినా ఆయన వెంటే నడిచామన్నారు. అయితే రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చి ఆయన నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా అధికారం తనచేతిలోకి తెచ్చుకున్న తరువాత కూడా ఏనాడూ తమ క్షేమ సమాచారాల గూర్చి పట్టించుకోకుండా తన స్వార్థ ప్రయోజనాలను చూసుకున్నారని ఆరోపించారు.

## ఉరవకొండలో అట్టహాసంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

**-జండా ఎగురవేసి కేక్ కట్ చేసిన యువనేత వై.ప్రణయ్‌రెడ్డి**

**-దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం అట్టహాసంగా జరిగింది. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంవద్ద పార్టీ జండాను ఎగురవేసిన యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రధాన కూడళిలోగల దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రైతు శ్రామిక యువజన పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజాభిమానంలో అధికారంలోకి వచ్చిన పార్టీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో జనరంజక పాలన అందిస్తోందన్నారు. పార్టీను మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన ముందున్న లక్ష్యమని ప్రతి ఒక్కరం ఈ రెండు నెలలు సైనికుల్లా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, టౌన్ బ్యాంకు అధ్యక్షులు చంగల మహేష్, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్‌బోర్డు సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున, గురికాల ఓబుళమ్మ, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, నాయకులు యం.అశోక్‌కుమార్, యం.బసవరాజు, బి.ఆసీఫ్, వడ్డే భీమేష్‌బాబు, బీరే శివ, మూలగిరిపల్లి బసవరాజు, శేఖర్, జోగి విజయ్, అయ్యార్ దాదు, ఎన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

**- మూడు పార్టీల పొత్తుతో వణుకుపడుతున్న తాడేపల్లి**

**- పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవిత**

పెనుకొండ, మార్చి 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క ఆర్యాలయంలో పెనుకొండ మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మూడు పార్టీల పొత్తుతో తాడేపల్లి వణుకుతోందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల పొత్తుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి భయం పట్టుకుందని చంద్రబాబునాయుడు విజన్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. మన ప్రాంతానికి కియా లాంటి పరిశ్రమలు మరిన్ని రావాలన్నా గొల్లపల్లి రిజర్వాయర్ లాంటి ప్రాజెక్టులు రావాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసే పెనుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. బుధవారం మునిమడుగు నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మునిమడుగు వెంకటరాముడు సర్పంచు శ్రీనివాసులు, మాజీ సర్పంచు గుట్టూరు సూర్యనారాయణ డివి ఆంజినేయులు, రామలింగ షాకత్ చంద్రకాంతమ్మ, రమణమ్మ, రఘువీరా చౌదరి జనసేన నాయకులు కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఐక్యత తెలుపుతున్న నాయకులు

## నా ఓటు-నా భవిష్యత్తు అవగాహన ర్యాలీ

**-18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు**

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త



నా ఓటు-నా భవిష్యత్తు ర్యాలీ దృశ్యం

ఉరవకొండలో మంగళవారం నా ఓటు-నా భవిష్యత్తు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ఎంపీడీఓ యం.డి. అమృత్‌రాజ్ ఆధ్వర్యంలో బీఎల్‌ఓలు, పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్‌ఓలు, ఉపాధి హామీ సిబ్బంది, స్కూల్ పిల్లలతో బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టి పట్టణ ప్రధాన రోడ్డు గుండా క్లాక్‌టవర్ కూడళి వరకు ర్యాలీ నిర్వహించారు. స్వీప్ (సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ ర్యాలీలో త్వరలో జరిగే ఎన్నికల్లో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, మండల విద్యాధికారి-2 రమాదేవి, ఆర్‌ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

రామగిరి, మార్చి 12 ప్రభాతవార్త



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు నియోజ కవర్గం పరిటాల సునీత ఆదేశాల మేరకు మంగళవారం బాబుషూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ సూప ర్ సిక్స్‌లో భాగంగా బిసి డిక్లరేషన్ రైతులకు ఏ విధంగా లబ్ది చేకూరుతుంది ఏ పథకాలు వస్తాయి, పథకాల గురించి రామగిరి మండలం కొండాపురం పంచాయితీ మక్కిన వారి పల్లి, గ్రామంలో పరిటాల సిద్దార్థ నాయకత్వంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపిపి పరందాం యాదవ్, బూత్ కన్వీనర్ వెంకటేష్, చిత్తరంజన్ రామలింగ నాగరాజు ఆనందప్ప, ఎల్లప్ప, ఎర్ర భూమయ్య, రమేష్, ప్రభాకర, కోనప్ప నారాయణ, తిన్నావా నరసింహులు, విజయ్‌కుమార్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయడం జరిగిందన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 6, 11వ తరగతుల ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరణ

చెన్నేకొత్తపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుపబడుతున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో 2024-25 సంవత్సరంకుగాను, 6వ, 11వ తరగతులలో ప్రవేశం కోసం అలాగే 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో స్వీకరించబడునని చెన్నేకొత్తపల్లి కస్తూర్బా గాంధీ, ఎస్ఓ సువర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులు బడి మానేసిన పిల్లలు, బడి బయట పిల్లలు, అనాథ పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బిపిఎల్, బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. చెన్నేకొత్తపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 11వ తరగతికి ఎంపిపి గ్రూప్ కలదు, ఈ తరగతులకు ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు, మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడుతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు, ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించబడుతుందని ఆమె తెలియజేశారు.

## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం

రొద్దం, మార్చి 12 ప్రభాతవార్త



గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ శాంతి లక్ష్మి

మండలంలోని కుర్లపల్లి, నాగిరెడ్డి పల్లిలో సూపర్‌వైజర్ అనురాధ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు పెనుకొండ ప్రాజెక్టు సిడిపిఓ జి.శాంతమ్మ హాజరై గర్భవతులకు బాలింతలకు పోషకాహారం గూర్చి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఆవస్యకత, బాల్య వివాహాల నష్టలు తెలియపరిచారు. గర్భవతులకు బాలింతలకు పోషకాహార కిట్స్ ఇవ్వడం జరిగింది. ప్రతి గర్భవతి, బాలింత అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సౌభాగ్య, ఈశ్వరమ్మ, గర్భవతులు హాజరయ్యారు.

07ATP12_07ATP12.qxd 12-03-2024 PM 10:21 Page 1



## హంసవాహనంపై విహరించిన పరమేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**



హంసవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి మంగళవారం రాత్రి హంసవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అర్చకులు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రాత్రి స్వామివారు మేళతాళాల నడుమ హంసహవానంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు అంబటి రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 50 కుటుంబాలు వైకాపాలో చేరిక



వైకాపాలో చేరిన వారితో హర్షవర్ధన్‌రెడ్డి

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని వేములపాడు గ్రామంలో మంగళవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైకాపాలో చేరినట్లు మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, సాంబశివుడు తెలిపారు. గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు కళ్యాణ్‌తో పాటు 50 కుటుంబాలు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులమై వైకాపాలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, వేములపాడు వైకాపా నాయకుడు సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులోని అగాపే వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాడికి చెందిన బుర్గల బాష, దస్తగిరమ్మ కుమారుడు చాంద్‌బాష జన్మదినాన్ని పురస్కరించుకుని వారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులతో పాటు స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం



ఆసుపత్రికాలనీలో పర్యటిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, వైసిపి నాయకులు

**యాడికి, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆసుపత్రికాలనీలో మంగళవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల పథకాలతో పాటు లబ్దిదారులకు వివిధ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వున్న సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాల అమలు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, బ్రహ్మానందరెడ్డి, బాలరమేష్‌బాబు, అవుకు నాగరాజు, రామ్మోహన్, తిరుపతి, బాలపెద్దయ్య, కోటచౌదరి, జెసిఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్, శ్రీరాములు, దూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ బాషు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కార్పెంటర్ బాషు ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్‌మాసం పురస్కరించుకుని ఉపవాసదీక్ష అనంతరం వారికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింసోదరులు ఈ విందులో పాల్గొన్నారు.

## వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**



గాయపడ్డ రామాంజి

మండలంలోని గాజుకుంటపల్లి వద్ద ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో టిడిపి కార్యకర్త రామాంజినేయులు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మండల పర్యటనలో భాగంగా గాజుకుంటపల్లి వద్ద అదుపు రామాంజి అదుపుతప్పి ప్రమాదానికి గురైందని స్థానికులు తెలిపారు. గాయపడ్డ రామాంజిని 108 వాహనంలో కదిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు వారు వెల్లడించారు.

## విందుకు హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డి



భోజనం వడ్డిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని యర్రగుంటపల్లి, అక్కన్నపల్లి గ్రామాలతో పాటు పట్టణంలోని బిందెలకాలనీలో అభిమానులు మంగళవారం ఏర్పాటు చేసిన విందుకు తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విందులో అభిమానులకు జె.సి అశ్మిత్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు వైసిపిలో చేరిక



వైసిపిలో చేరిన వారితో సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, మార్చి 12 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీకి చెందిన సునీల్, రాజు, పవన్, శేషు, రేవతి కుటుంబాలతో పాటు మరో 15 కుటుంబాలు టిడిపి, జనసేన పార్టీలను వీడి యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా సాయిప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.

## నివాళులు అర్పించిన జె.సి అశ్మిత్‌రెడ్డి



నివాళులు అర్పిస్తున్న జెసి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, మార్చి 12 ప్రభాతవార్త**

మండలంలోని కోమలి గ్రామానికి చెందిన జె.సి అభిమాని శ్రీరంగారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా చిన్నపొలమడ గ్రామానికి చెందిన జె.సి అభిమాని చెన్నయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జె.సి అశ్మిత్‌రెడ్డి గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

## దేవరలో పాల్గొన్న రమేష్‌రెడ్డి



దేవరకు హాజరైన రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**

పట్టణంలోని బిందెలకాలనీ, బుడగజంగాలకానీలో మంగళవారం జరిగిన దేవరలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభిమానుల ఆహ్వానం ఆయన హాజరై విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జె.సి అశ్మిత్‌రెడ్డి



దర్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న

**తాడిపత్రిఅర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని తొలిరోజు మంగళవారం పట్టణంలోని కాల్వగడ్డవీధిలోని మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు జె.సి అశ్మిత్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లింసోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాను ఆశీర్వదించండి



ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 12 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో మరోదఫా వైకాపాను ఆశీర్వదించాలని జాన్సన్ కోరారు. మంగళవారం ఆయన 50 మంది దళిత క్రైస్తవులతో కలిసి పట్టణంలో ప్రచారాన్ని నిర్వహించారు. మరోమారు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించుకోవాలనే సంకల్పంతో స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమైనట్లు ఆయన తెలిపారు.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

విజనరీ చంద్రబాబు పాలనతోనే రాష్ట్రం అన్ని విధాలా సుభిక్షంగా, సురక్షితంగా ఉంటుందని భావించి టిడిపిలోకి చేరినట్లు తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు వెల్లడించారు. ఓడీచెరువు మండలం ఇనగళూరు గొల్లపల్లిలో మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో వైసిపి పార్టీకి చెందిన లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో 9 కుటుంబాలు బోడెద్దులపల్లికి చెందిన నాగరాజు, పెయింటర్ వీరాంజినేయులు, చంద్రానాయక్ పలువురు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎక్కడే కాని అభివృద్ధి కనుచూపు మేరలో కనిపించలేదన్నారు. కేవలం సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి చెందదని జగన్ గుర్తెరగలేదన్నారు. ఉద్యోగాల కోసం తమ పిల్లలు రాష్ట్రం వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తుంటే తమకు సిగ్గుగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థుడన్నారు. అంతకు ముందు వైసిపి నాయకుడు లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పుష్పం గుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఇనగళూరు పంచాయితీలో గత వారం 53 కుటుంబాలు చేరగా త్వరలో మరికొందరు వైసిపి ప్రముఖులు టిడిపిలో చేరే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, నాయకులు జెరిపిటి అంజినప్ప, తుమ్మల మహబూబ్‌బాష, చౌట కిష్టప్ప, శబరీష్‌నాయుడు, సూరి, మాజీ డీలర్ చంద్రశేఖర్, గిరినాథ్‌రెడ్డి, ఇనగళూరు భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, పీట్ల సుధాకర్, రంగారెడ్డి, నారపరెడ్డి, రఘునాథరెడ్డి, ఇర్షాద్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంట నష్ట పోయిన రైతును ఆదుకోవాలి

**- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి**



దగ్ధమైన పంటను పరిశీలిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**

గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రెండు ఎకరాల్లో కొర్ర, అనప పంట సాగుచేసి నష్టపోయిన బాధిత రైతు ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఓడిసి మండలం ఇనగళూరు గ్రామానికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శబరీష్‌నాయుడు పొలాన్ని పల్లె స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ....చేతికి వచ్చిన కొర్ర, అనప పంటతో పాటు వ్యవసాయ పరికరాలు, మోటార్, డ్రిప్పు పరికరాలు మంటల్లో పూర్తిగా కాలిపోయాయన్నారు. సుమారు రూ 3 లక్షల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు గగ్గోలు పెడుతున్నాడన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని జరిగిన పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతును ఆదుకోవాలని తహశీల్దార్‌కు ఫోన్ ద్వారా సూచించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అదే విధంగా రామిరెడ్డిపల్లికి చెందిన టిడిపి నాయకుడు రమణ తల్లి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ 5 వేలు ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, నాయకులు జెరిపిటి అజినప్ప, ఆర్ఎంపి జాకీర్ అహ్మద్, కొండే ఈశ్వరయ్య, పీట్ల సుధాకర్, నిజాం, కంచి సురేష్; ఓబుళరెడ్డి, అంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, జయచంద్రారెడ్డి, సూరి, మండోజి ఆరీఫ్‌ఖాన్, లక్ష్మినారాయణరెడ్డి, సాదీ నాగరాజు, అబ్లుహుసేన్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - ఎంపిడిఓ

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**



సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రజల నుండి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపిడిఒ వీరాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిలమకూరు, బొప్పేపల్లి, సింగవరం, చింతకాయమంద-1,2 సచివాలయాలను ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వుండాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. అనంతరం సక్షేమ పథకాల లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## యల్లనూరుకు నైట్‌హాల్ట్ బస్సు సౌకర్యం

**యల్లనూరు, మార్చి 12 ప్రభాతవార్త**



తాడిపత్రి టు యల్లనూరు నైట్‌హాల్ట్ బస్ సౌకర్యం మంగళవారం నుండి నడుస్తుందని డిపో మేనేజర్ శంకర్ తెలిపారు. గత 3 సంవత్సరాల నుండి సాయంత్రం 6.30 గంటలు దాటితే యల్లనూరుకు బస్సు సౌకర్యం లేదని దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, కమలాకర్‌రెడ్డి, పక్కీరప్ప, తిమ్మూర్తిలు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి బస్సు సౌకర్యం కల్పించారు. తాడిపత్రిలో రాత్రి 8.30 గంటలకు బస్సు బయలుదేరి యల్లనూరుకు 9.30 గంటలకు చేరుకుంటుందని సింహాద్రిపురం 10.30 చేరుకుంటుందని నైట్ అక్కడ నుండి ఉదయం యల్లనూరు మీదుగా 5.30 గంటలకు తాడిపత్రికి బయలుదేరుతుందని తెలిపారు. ఈ సర్వీస్‌ను ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు.

## మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం



వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

**నంబులపూలకుంట, మార్చి 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో ఏడిఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ 2024 సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక విత్తనాలు ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని క్లుప్తంగా ఈ సమావేశంలో వివరించడం జరిగింది. అదే విధంగా వేరుశనగ పంటలో కొంత్త వంగడాలను రాబోవు ఖరీఫ్ 2024కి రైతులకు అందించాలని వివరించారు. సున్నవడ్డీ, పంటనష్ట పరిహారం విడుదల చేశారని వరించారు. రబీలో బోరు బావులు క్రింద వేరుశనగ సాగుచేసిన నాణ్యత కలిగిన కాయలను రైతు భరోసా కేంద్రం ద్వారా క్వింటా 6377-00తో కొనుగోలు చేస్తామని మీ రైతుభరోసా కేంద్రంలో రైతులు సంప్రదించాలని వివరించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ బయ్యారెడ్డి, ఏడిఏ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్‌రెడ్డి, ఏఈఓ శిరీష, ఆర్‌బికె సిబ్బంది మరియు యంపిఈఓలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి



ఆటోడ్రైవర్‌కు సూచనలు సలహాలు ఇస్తున్న ఎస్సై కెయం లింగన్న

**నల్లచెరువు, మార్చి 12, ప్రభాతవార్త:**

నల్లచెరువు మండలంలోని ఆటోడ్రైవర్‌లు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని స్థానిక ఎస్సై లింగన్న తెలిపారు. డ్రైవింగ్ చేసేప్రతి ఆటో డ్రైవర్ రోడ్డునియామాలు తప్పకుండా పాటించాలని, డ్రైవర్ చేసే డ్రైవర్‌లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆటో డ్రైవర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై లింగన్న మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్‌లను వేసుకోరాదని, ఆటోలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, ఎక్కడపడితే అక్కడ ఆటోలో నిలుపరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆటోడ్రైవర్‌లు, ఆటోల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్‌లు, పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న వైకాపా నాయకులు

**కదిరి, మార్చి 12 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. వైకాపా మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, మున్సిపల్‌చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్ కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపిని జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించి పేదప్రజలకు మంచి చేసే విధంగా తోడ్పాటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు వైసిపి చేసింది శూన్యమే

**-జిల్లా ఉపాధ్యక్షులు ఏ.కృష్ణమూర్తి**



**అమడగూరు, మార్చి 12 ప్రభాతవార్త**

కాపులకు వైసిపి ప్రభుత్వం చేసింది శూన్యమే అని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, కాపు సీనియర్ నాయకులు ఏ.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం తన స్వార్థం కోసం వైసిపిలో చేరారని ఆయన పార్టీలో చేరడం చాలా విడ్డూరంగా వుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్‌లోని యువత, విద్యార్థులు, మేధావులు ప్రతి ఇక్కరూ అభివృద్ధిబాటలో వుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నో పారిశ్రామిక కంపెనీలు తీసుకొస్తారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. కదిరిలో కందికుంట వెంకటప్రసాద్‌ను కులాలు, మతాలకు అతీతంగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## కేజీబీవోలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**ఓబుళదేవరచెరువు, మార్చి 12, ప్రభాతవార్త**



2024-25 విద్యాసంవత్సరానికి 6, 11వ తరగతుల్లో ప్రవేశానికి అన్‌లైన్ ద్వారా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారిణి గీతా తెలిపారు. స్థానిక కేజీబివిలో విలేకరులతో మాట్లాడుతూ.... 6(40), 11(40)వ తరగతితో పాటు 7-2, 8-1, 9-2 ఖాళీలు ఉన్నాయన్నారు. నేటి నుండి ఏప్రిల్ 11వ తేదీలోగా అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథలు, బడి బయట చిన్నారులు, డ్రాపౌట్స్ (సగంలో బడి మానేసినవారు) పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబలోని బాలికలు మాత్రమే ప్రవేశాలకు అర్హులన్నారు. ఏపికేజిబివి.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వైబ్‌సైట్‌లో విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. సేందేహాలను నివృతి కోసం స్థానిక కేజిబివిలో కేటాయించిన సమయాల్లో మాత్రమే సంప్రదించాలని ఎస్ఓ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కెజిబివిలో 6, 11 తరగతులకు దరఖాస్తులు ఆహ్వానం

**- ఎస్ఓ శిరీష**

**నల్లచెరువు, మార్చి 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ తరగతి నుండి 11వ తరగతి ఎంఈసి గ్రూపు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

7,8వ తరగతి మిగిలిన సీట్లు భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, సీట్లు భర్తీలు అనాధ పిల్లలు, డ్రాపోర్ట్స్ విద్యార్థులకు, ఎస్సి, ఎస్టి, మైనార్టీ, ఓబిసి (బీడిపియల్) బాలికలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వచ్చే నెల 11లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వెబ్‌సైట్‌లో విద్యార్థినీలు ధరఖాస్తు చేసుకోగా పారదర్శక పరిశీలన అనంతరం ఎంపికైన వారి ఫోన్ నెంబర్‌లకు మెసెజ్ రూపంలో సమాచారం అందిస్తామని తెలిపారు.

